# BASIC BIBLE COURSE

**by Ira Y. Rice Jr**

**క్రైస్తవులు బాప్తిస్మమిచ్చు యోహాను బోధకుగాని, బాప్తిస్మమునకుగాని బద్ధులుకారు**

**Christians are not Governed by the preaching or the Baptism of Jonh the Baptist**

## 6వ పాఠము

**పరిచయము : ఇప్పటివరకు ఈబైబిలు పాఠముల ద్వారా 1) సత్యవాక్యమును సరిగా విభజించుట 2) సమస్తమును కలిగిన విధమును మరియు 3) మానవుని యెడల దేవుని చిత్తములో గల మూడు ముఖ్యయుగములను, అనగా పితరుల యుగము, యూదుల యుగము మరియు క్రైస్తవ యుగములను గూర్చి తెలిసికొంటిమి.**

మొదటి 2500 సం"ల మట్టుకు దేవుడు ఆయా వ్యక్తులను (పితరులకు) తన చిత్తమును తెలియజేసెను . ఆవ్యక్తులు మరణించగా ఆయాజ్ఞ వారితో మరణించెను అట్లే దేవుని నుండి మోషే ద్వారా కలిగిన ధర్మశాస్త్రము, పది ఆజ్ఞలతో సహా, సిలువ యొద్ద అంతమయెను. అయితే బాప్తిస్మమిచ్చు యోహాను చేసిన బోధను గూర్చియు, అతడిచ్చిన బాప్తిస్మమును గూర్చియు యేమి చెప్పుదుము?

దేవుని యొద్దనుండి పంపబడిన యొక మనుష్యుడుండెను: అతని పేరు యోహాను" అనునది సత్యము (యోహాను1:6) దేవుని యొద్దనుండి పంపబడిన వాడు గనుక, అతడు ఒక నిర్దిష్టకార్యక్రమాన్ని నెరవేర్చుటకు వచ్చాడనునది విశదమే.

ఈ పాఠములో1) ఆకార్యక్రమమేమిటో తెలిసికొందుము 2) సిలువకు ముందు ఆ ప్రయోజనం అంతా సంపూర్తిగా నెరవెరెను మరియు 3) యూదుల యుగం అంతముకాగానే, యోహాను ఆ యుగంలో యుండి పనిచెసిన వాడు గనుక అతని బోధ అతడిచ్చిన బాప్తిస్మము కూడ అంతమయ్యెను. తద్వారా పెంతెకొస్తు దినమున అపోస్తలుకార్యములు రెండవ అధ్యాయములో క్రీస్తు యొక్క క్రొత్తనిబంధన అమలులోనికి వచ్చుట మార్గము సరాళము చేయబడెను.

I. యెషయా ప్రవర్త యోహాను రాకను గూర్చి ముందుగానే ప్రవచించెను:

1. క్రీస్తుకు 800 సం॥ల పూర్వము ప్రవక్తయైన యెషయా జీవించెను. అతడు ఆమోజు కుమారుడు, ఉజ్జియు, యోతాము, ఆహజు, హిజ్కియా అను యూదా రాజుల కాలములో



అతడు ప్రవచించెను.

2. అతడు ప్రవచన గ్రంథము 40:3-8లో మనమిట్లు చదువగలము: "ఆలకించుడి అడవిలో ఒకడు ప్రకటించుచున్నాడు, ఎట్లనగా అర్యములో యెహోవాకు మార్గము సిద్ధపరచుడి, ఎడారులో మాదేవుని రాజమార్గము సరాళము చేయుడి, ప్రతిలోయను ఎత్తుచేయవలెను. ప్రతి పర్వతమును ప్రతికొండను అణచవలెను. వంకరవి చక్కగాను కరుకైనవి సమముగాను ఉండవలెను. యెహొవ మహిమ బయలు పరచబడును. ఒకడును తప్పకుండ సర్వసరీరులు దానిని చూచెదరు. ఈలాగు జరుగునని యెహొవా సెలవిచ్చుచున్నాడు. ఆలకించుడి, ప్రకటించమని యొకడు ఆజ్ఞ ఇచ్చుచున్నాడు. నేనేమి ప్రకటింతునని మరి యొకడగుచున్నాడు. సర్వశరీరులు గడ్డియై యున్నారు. వారి అందమంతయు అడవి పూవ్వవలెనున్నది. యెహొవా తన శ్వాసను దాని మీద ఊదగా గడ్డి యెండి పోవును, దాని పూవ్వు వాడి పోవును. మన దేవుని వాక్యము నిత్యము నిలుచును". ఈమాటలపై ఆధారపడి ప్రభువు యొక్క క్రీస్తు రాకమునుపు ప్రవక్తయైన ఏలియా మొదట రావలసి యున్నదని ఇశ్రాయేలీయులు చెప్పుకొనేవారు( మలాకీ 3 :1 ;4:5-6)

3. ఈప్రవచనము యొక్క నెరవెర్పే బాప్తిస్మమిచ్చు యోహనని చెప్పె లేఖన భాగములలో కొన్ని ఈ దిగువ పొందుపరచబడినవి;

A. మత్తయి3:1-3;" ఆదినముల యందు బాప్తిస్మమిచ్చు యోహను వచ్చి పరలోకరాజ్యము సమీపించియున్నది. మారుమనస్సు పొందుడని యూదయ అరణ్యములో ప్రకటించుచుండెను. ప్రభువు మార్గము సిద్ధపరచుడి, ఆయన త్రోవలు సరాళము చేయుడని అరణ్యములో కేకవేయునొకని శబ్దము అని ప్రవకతయైన యెషయా ద్వారా చెప్పబడిన వాడితడే".

B. మార్కు1:1-4:"దేవుని కుమారుడైన యేసు సువార్త ప్రారంభము; ఇదిగో నాదూతను నీకు ముందుగా పంపుచున్నాను; అతడు నీమార్గము సిద్ధపరచును. ప్రభువు మార్గము సిద్దపరచుడి, ఆయన త్రోవలను సరాళము  చేయుడని అరణ్యములో కేకవేయుచున్న ఒకని శబ్దము అని ప్రవక్తయైన యెషయా చేతవ్రాయబడినట్టు బాప్తిస్మమిచ్చు యోహను అరణ్యములో ఉండి, పాపక్షమాపణ నిమిత్తమము మారుమనస్సు విషయమై బాప్తిస్మము ప్రకటించుచు వచ్చెను.

C. లూకా3:1-6; "తిబేరి కైసరు ఏలుబడిలో పదునైదవ సంవత్సరముందు యూదయకు పొందిపిలాతు అధిపతిగాను, గలిలయకు హేరోదు చతుర్ధాధిపతిగాను, ఇతూరయత్రకోనితి దేశములకు అతని తమ్ముడైన ఫిలిప్పు చతుర్ధాధిపతిగాను అబిలేనే దేశమునకు లుసానియ అధిపతిగాను, అన్నయు కయపయు ప్రధాన యాజకులుగాను ఉన్న కాలమున అరణ్యములో నున్న జెకర్య కుమారుడైన యెహనునొద్దకు దేవుని వాక్యము వచ్చెను. అంతట అతడు వచ్చి పాపక్షమాపణ నిమిత్తము మారుమనస్సు నిమిత్తమై బాప్తిస్మము పొందవలెనని యొర్దాను నదీ ప్రదేశమందంతట ప్రకటించుచుండెను- ప్రభువు మార్గము సిద్ధపరచుడి, ఆయన త్రోవలను

సరాళము చేయుడి. ప్రతిపల్లము పూడ్చబడును. ప్రతికొండయు మెట్టయు పల్లము చేయబడును, వంకర మార్గములు తిన్ననివగును, కరకుమార్గములు నున్నవివగును, సకల శరీరులు దేవుని రక్షణ చూతురు అని అరణ్యములో కేకలు వేయుచున్న యొకని శబ్ధము అని ప్రవక్తయైన యెషయా వాక్యములు గ్రంధమందు వ్రాయబడినట్లు ఇది జరిగెను"

D. యోహాను 1:23 : "అందుకతడు – ప్రవక్తయైన యెషయా చెప్పినట్లు నేను ప్రభువుత్రోవ సరాళముచేయుడి అని అరణ్యములో ఎలుగెత్తి చెప్పు ఒకని శబ్దము అని చెప్పెను".

II. యోహాను రాకను గూర్చి మలాకీ ముందుగనే ప్రవచించెను :

క్రీ॥పూ॥ 445–432 సం॥లు కాలములో జీవించిన ప్రవక్తయైన మలాకీ యోహాను రాకను గూర్చి ఈ విధముగా ప్రవచించెను:.

1. మలాకీ 3:1 "ఇదిగో నాకు ముందుగా మార్గము సిద్ధపరచుటకై నేను నా దూతను పంపుచున్నాను".

2. మత్తయి 11:7–15: "వారు వెళ్లిపోవుచుండగా యేసు యోహానును గూర్చి జనసమూహముతో ఈలాగు చెప్పసాగెను– మీరేమి చూచుటకు అరణ్యములోనికి వెళ్లిరి ? గాలికి కదలుచున్న రెల్లునా ? మరి ఏమిచూడ వెళ్లతిరి ? సన్నపు బట్టలుధరించుకొన్న మనుష్యనా ? ఇదిగో సన్నపు బట్టలు ధరించుకొనువారు రాజగృహములలో నుందురుగదా? మరేమి చూడవెళ్లితిరి? ప్రవక్తనా? అవుని గాని ప్రవక్తకంటే గొప్ప వానినని మీతో చెప్పుచున్నాను. ఇదిగో నేను నా దూతను నీకు ముందుగా పంపుచున్నాను. అతడే నీ ముందర నీ మార్గము సిద్ధపరచును అని యెవని గూర్చి వ్రాయబడెనో అతడే నీ ముందర నీ మార్గము సిద్ధపరచును అని యెవని గూర్చి వ్రాయబడెనో అతడే ఈ యోహాను, స్త్రీలు కనిన వారిలో బాప్తిస్మమిచ్చు యోహానుకంటె గొప్పవాడు పుట్టలేదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. అయినను పరలోకరాజ్యములో అల్పుడైనవాడు అతని కంటె గొప్పవాడు. బాప్తిస్మమిచ్చు యోహాను మొదలుకొని యిప్పటివరకు పరలోక రాజ్యము బలాత్కారముగా పట్టబడుచున్నది. బలాత్కారులు దాని నాక్రమించుకొనుచున్నారు. యోహాను కాలము వరకు ప్రవక్తలందరును ప్రవచించుచూ వచ్చిరి ధర్మశాస్త్రము సహా ప్రవచించుచుండెను. ఈ సంగతి నంగీకరించుటకు మీకుమనస్సుంటే సహా ప్రవచించుచుండెను. ఈ సంగతి నంగీకరించుటకు మీకుమనస్సుంటే రాబోవు ఏలియా యితడే. వినుటకు చెవులు గలవాడు వినునుగాక".

A. మత్తయి 17:10–13: "అప్పుడాయన శిష్యుడు–ఈలాగైతే ఏలియా ముందురావలెనని శాస్త్రులెందుకు చెప్పుచున్నారని ఆయన నడిగిరి. అందుకాయన ఎలియా వచ్చి సమస్తమును చక్కబెట్టుననుమాట నిజమే. అయినను ఏలియా యిదివరకే వచ్చెను; వారతని ఎరెగక తమకిష్టము వచ్చినట్లు అతనియెడల చేసిరి. మనుష్యకుమారుడు



కూడ అలాగే వారిచేతశ్రమలు పొందబోవు చున్నాడని మీతో చెప్పుచున్నానెను. అప్పుడాయన బాప్తిస్మమిచ్చు యోహానును గూర్చి తమతో చెప్పెనని శిష్యులు గ్రహించిరి".

B. మార్కు 9:11–13 : "వారు ఏలియా ముందురావలెనని శాస్త్రుల చెప్పుచున్నారే, యేదేమని ఆయన నడిగిరి, అందుకియన ఏలియా ముందువచ్చి సమస్తమును చక్కపెట్టినను మాట నిజమే; అయినను మనుష్యకుమారుడు అనేక శ్రమలు పడి వ్రాయబడిన ప్రకారము వారు తమకిష్టము వచ్చినట్టు అతని యెడల చేసిరనియు మీతో చెప్పుచున్నానని వారితో అనెను".

C. లూకా 7:24–27 : "యోహాను దూతలు వెళ్లిన తరువాత ఆయన యోహానును గూర్చి జనసమూహములతో ఈలాగు చెప్పసాగెను– మీరేమి చూచుటకు అరణ్యము లోనికి వెళ్లితిరి ? గాలికికదులుచున్న రెల్లునా? మనేమి చూడవెళ్లితిరి ? ప్రవక్తనా ? అవునుగాని ప్రవక్తకంటె గొప్పవానినని మీతో చెప్పుచున్నాను– ఇదిగో నేను నా దూతను నీకు ముందుగా పంపుచున్నాను. అతడు నీకు ముందుగా పంపుచున్నాను. అతడు నీ ముందర మార్గము సిద్ధపరచును అని యెవరిని గూర్చి వ్రాయబడెనో అతడే యీ యోహాను".

**గమనిక :** అపొ. యోహాను వ్రాసిన బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క మాటలను చదివి అందులో స్వవిరుద్ధ సంగతులున్నట్లు కొందరు భావిస్తారు. యోహాను 1:19–32లో ఈలాగు వ్రాయబడియున్నది.

నీవెవడవని అడుగుటకు యూదులు యెరూషలేము నుండి యాజకులను, లేవీయులులను యోహానునొద్దకు పంపినప్పుడు అతడిచ్చిన సాక్ష్యమిదే. అతడు ఎరుగననక ఒప్పుకొనెను.. క్రీస్తును కానని ఒప్పుకొనెను. కాగా వారు – నీవెవరువు, నీవు ఏలియావా అని అడుగగా అతడు కాననెను. నీవు ఆ ప్రవక్తనా అని అడుగగా కానని ఉత్తరమిచ్చెను, కాబట్టి వారు నీవెవరువు? మమ్మును పంపిన వారికి మేము ఉత్తరమియ్యవలెను గనుక నిన్ను గూర్చి నీవేమని చెప్పుకొనుచున్నావని అతని నడిగిరి. అందుకతడు ప్రవక్తయైన యెషయా చెప్పినట్లు నేను ప్రభువు త్రోవసరాళము చేయుడి అని అరణ్యములో ఎలుగెత్తి ఒకని శబ్దము అని చెప్పెను".

E. పై లేఖన భాగములతోనే మనం ఒక ముగింపునకువస్తే యేసు చెప్పినదానికి. యోహాను చెప్పినదానికి వైరుధ్యమున్నట్లు తప్పక భావిసాము. మత్తయి11లోను... మార్కు 9, లూకా 7లోను రాబోవు ఏలియా యోహానేయని యేసు బోధించెను. అయితే నీవు ఏలియావా? అని యోహానును ప్రశ్నింపగా అతడు నేనుకాదనెను.

I. ప్రశ్న : ఈ వైరుధ్యాన్ని పరిష్కరించుట యెట్లు ?

దీనికి జవాబు యోహాను జన్మించకముందు జెకర్యాకు దేవుని దూత చెప్పిన

మాటలలోయున్నది. లూకా 1:13లో దూత అతనితో ఇట్లనెను : "జెకర్యా భయపడకుము; నీ ప్రార్ధన వినబడినది, నీభార్య ఎలీసబెతు నీకు కుమారుని కనును; అతనికి యెహానని పేరు పెట్టుదువు" 17వ వచనములో, "మరియు అతడు తండ్రుల-హృదయములను పిల్లల తట్టునకును అవిధేయులను నీతి మంతుల జ్ఞానము ననుసరించుటకును త్రిప్పి ప్రభువు కొరకు ఆయత్తపడియున్న ప్రజలను సిద్ధపరచుటకై ఏలియా యొక్క ఆత్మయు శక్తియు గలవాడై ఆయనకు ముందుగా వెళ్లును" అని చెప్పెను గనుక యోహాను శారీరకంగా ఏలియా కాదుగాని, అతడే ఏలియా యొక్క అత్మయు శక్తియుగలవాడై యుండెను. లేవీయులు. యాజకులు అడిగినప్రశ్నను బట్టి వారు యోహానను భౌతికంగా ఏలియాయని తలంచారు. అందువలన నేను ఏలియాను కానని అతడు వారికి జవాబిచ్చాడు. అయితే యోహాను అత్మలోను శక్తిలోను ఏలియా వంటి వాడని యేసు ఎరిగి, ఏలియా ముందు రావలసి యుండెనని చెప్పెను. ఈరెండు సందర్భాలను ఎరిగియుంటే, యోహాను శారీరకంగా ఏలాయాకాదు, గాని అతని వంటి ఆత్మయు గలవాడు గనుక అందులో స్వవిర్ధ సంగతి యేమియులేదు.

## III. బాప్తిస్మమిచ్చు యోహాను జన్మించిన విధము :

### A. దూత ప్రకటన : లూకా 1:5-22

"యూదా దేశపు రాజైన హేరోదు దినములలో అబీయా తరగతిలోనున్న జెకర్యా అను యాజకుడొకడుండెను. అతని భార్య అహరోను కుమార్తెలలో ఒకతె; ఆమె పేరు ఎలీసబెతు, వీరద్దరు ప్రభువు యొక్క సకలవిధములైన ఆజ్ఞలు చొప్పునను. న్యాయవిధులు చొప్పునను నిరపరాధులుగా నడుచుకొనుచు దేవుని దృష్టికి నీతిమంతులైఐ యుండిరి. ఎలీసబెతు గొడ్రాలైనందున వారికి పిల్లలు లేకపోయిరి. మరియు వారిద్దరు బహుకాలము గడిచిన వృద్ధులైరి.

"జెకార్యా తరగతి క్రమము చొప్పున దేవుని యెదుట యాజకధర్మము జరిగించుచుండగా, యాజక మర్యాదచొప్పున ప్రభువు ఆలయములోనికి వెళ్లి ధూపము వేయుటకు అతనికి వంతువచ్చెను. ధూపసమయమందు ప్రజల సమూహమంతయు వెలుపల ప్రార్ధన చెయుచుండగా ప్రభువు దూత ధూపవేదిక కుడివైపున నిలిచి అతనికి కనబడగా - జెకర్యా అతని చూచి, తొందరపడి భయపడిన వాడాయెను. అప్పుడా దూత అతనితో జెకర్యా భయపడకుము, నీ ప్రార్ధన వినబడినది, నీ భార్యయైన ఎలీసబెతు నీకు కుమారుని కనును, అతనికి యోహానని పేరు పెట్టుదువు. అతడు ప్రభువు దృష్టికి గొప్పవాడై ద్రాక్షారసమైనను, మద్యమైనను, త్రాగక, తన తల్లి గర్భమున పుట్టినది మొదలుకొని పరిశుద్ధాత్మతో నిండుకొనినవాడై ఇశ్రాయేలీయులలో అనేకులను ప్రభువైన వారి దేవునివైపు త్రిప్పును, మరియు అతడు తండ్రుల హృదయములను పిల్లల తట్టునకును, అవిధేయులను నీతిమంతుల జ్ఞానమును అనుసరించుటకును, త్రిప్పి, ప్రభువుకొరకు



ఆయత్తపడియున్న ప్రజలను సిద్ధపరచుటకై ఏలియా యొక్క ఆత్మయు శక్తియు గలవాడై ఆయనకు ముందుగా వెళ్లును గనుక నీకు సంతోషమున, మహానందమును కలుగును; అతడు పుట్టినందున అనేకులు సంతోషింతురు అనెను. జెకార్యా-యిది నాకేలాగు తెలియను ? నేను దేవుని సముఖమందు నిలుచు గబ్రియేలును, నీతో మాటలాడుటకును, ఈ సువార్తమానము నీకు తెలుపుటకును పంపబడితిని. మరియు నామాటలు వాటికాలమందు నెరవేరును నీవు వాటిని నమ్మలేదు గనుక సంగతులు జరుగుదినము వరకు నీవు మాటలాడక మౌనియై యుందువని అతనితో చెప్పెను. ప్రజలు జెకర్యా కొరకు కనిపెట్టుచుండి, ఆలయము నందు ఆలస్యము చేసినందున ఆశ్చర్యపడిరి. అతడు వెలుపలికి వచ్చినప్పుడు వారితో మాటలాడలేకపోయినందున. ఆలయమునందు అతనికి దర్శనము కలిగినదని వారు గ్రహించిరి. అప్పుడతడు వారికి సంజ్ఞలు చేయుచు మూగవాడై యుండెను".

### B. జెకర్యా భార్య ఎలీసబెతు గర్భవతి యాయెను : లూకా 1:24-25

"ఆ దినములైన పిమ్మట అతని భార్య ఎలీసబెతు గర్భవతియై - మనుష్యులలో నాకుండిన అవమానము తీసివేయుటకు నన్ను కటాక్షించిన దినములలో ప్రభువు ఈలాగున చేసెననుకొని, అయిదు నెలలు ఇతరుల కంటబడకుండెను".

### C. గబ్రియేలు దూత మరియకు దర్శనమిచ్చుటకు : లూకా 1:26-28

"ఆరవ నెలలో గబ్రియేలన దేవదూత గలిలయలోని నజరేతను ఊరిలో దావీదు వంశస్థుడైన యేసేపును ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్యక యొద్దకు దేవుని చేత పంపబడెను. ఆకన్యకపేరు మరియ ఆ దూత లోపలికి వచ్చి ఆమెను చూచి దయాప్రాప్తులారా, నీకు శుభము; ప్రభువు నీకు తోడైయున్నాడని చెప్పెను. ఆమె ఈ మాటకు బహుగా తొందరడి ఈ శుభవచనమేమిటో యని ఆలోచించుకొనుచుండగా దూత మరియా, భయపడకుము; దేవుని వలన నీకు కృప పొందితివి. ఇదిగో నీవు గర్భము ధరించి, కుమారునికని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు. ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును, ప్రభువైన యాకోబు వంశస్థులను యుగముగములు ఏలును; ఆయన రాజ్యము అంతములేనిదై యుండునని ఆమెతో చెప్పెను. అందుకు మరియ నేను పురుషుని ఎరుగనిదాననే, యిదేలాగు జరుగునని దూతతో అనగా దూత పరిశుద్ధాత్మ నీ మీదికి వచ్చును ; సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును. మరియు నీ బంధువురాలు ఎలీసబెతు కూడ తన వృద్ధాప్యమందు ఒక కుమారుని గర్భము ధరించి యున్నది. గొడ్రాలనబడిన ఆమెకు యిది ఆరవసమాసము. దేవుడు చెప్పినయేమాటయైనను నిరర్ధకము కానేరదని ఆమెతో చెప్పెను. అందుకు మరియ ఇదిగో ప్రభువు దాసురాలను; నీ మాటచొప్పున నాకు జరుగును గాక అనెను. అంతట దూత ఆమె యొద్దనుండి వెళ్లెను.

**D. ఎలీసబెతు గర్భములో యోహాను గంతులు వేయుట : లూకా 1:39-56**

“ఆ దినములయందు మరియలేచి యూదా ప్రదేశములోని కొండసీమలోనున్న ఒక ఊరికి త్వరగా వెళ్లి జెకర్యా యింటిలో ప్రవేశించి, ఎలీసబెతుకు వందనములు చేసెను. ఎలీసబెతు మరియ యొక్క వందనము వినగానే, ఆమె గర్భములో శిశువు గంతులు వేసెను. అంతట ఎలీసబెతు పరిశుద్ధాత్మతో నిండు కొనినదై బిగ్గరగా యిట్లనెను స్త్రీలలో నీవు ఆశీర్వదింపబడినదానవు. నీ గర్భఫలమును ఆశీర్వదింపబడెను. నాప్రభువు తల్లి నా యొద్దకు వచ్చుట నాకేల ప్రాప్తించెను? ఇదిగో నీ శుభవచనము నాచెవిని పడగానే, నా గర్భములోని శిశువు ఆనందముతో గంతులువేసెను. ప్రభువు ఆమెకు తెలియజేయించిన మాటలు సిద్ధించును గనుక నమ్మిన ఆమె దన్యురాలెను. అంతట మరియ ఇంచుమించు మూడునెలలు ఆమెతో కూడ ఉండి, పిమ్మట తన యింటికి తిరిగి వెళ్లెను”.

**E. బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క జననము : లూకా 1:57- 58.**

“ప్రసవకాలము వచ్చినప్పుడు ఎలీసబెతు కుమారునికనెను. అప్పుడు ప్రభువు ఆమెమీద మహా కనికరముంచెనని ఆమె పొరుగువారును బంధువులును విని ఈమెతో కకూడ సంతోషించిరి ”.

**F. యోహాను సున్నతి చేయబడుట, పేరు పెట్టబడుట : లూకా 1:59-64**

“ఎనిమిదవ దినమున వారు ఆశిశువుకు సున్నతి చేయవచ్చి, తండ్రి పేరునుబట్టి జెకర్యా అను పేరు వానికి పెట్టబోవుచుండగా తల్లి ఆలాగువద్దు. వానికి యెహానని పేరు పెట్టవలెనని చెప్పెను. అందుకు వారు నీ బంధువులలో ఆ పేరుగల వాడెవడును లేడే అని ఆమెతో చెప్పి. వానికి ఏ పేరు పెట్టగోరుచున్నావని వాని తండ్రికి సంజ్ఞలు చేసి అడిగిరి. అతడు వ్రాతపలకతెమ్మని -వాని పేరు యోహానని వ్రాసెను; అందుకు వారందరు ఆశ్చర్యపడిరి. వెంటనే అతని నోరు తెరవబడి, నాలుకసడలి, అతడు దేవుని స్తుతించుచు మాటలాడసాగెను”.

**G. తన కుమారుడైన యోహాను గూర్చి జెకర్యా ప్రవచించుట లూకా 1:67-80**

“మరియు అతని తండ్రి జెకర్యా పరిశుద్ధాత్మ పూర్ణుడై యిట్లు ప్రవచించెను: ప్రభువైర ఇశ్రాయేలు దేవుడు స్తుతింపబడునుగాక, ఆయన తన ప్రజలకుదర్శనమిచ్చి వారికి విమోచన కలుగజేసెను తన సేవకుడైన దావీదు వంశమందు మనకొరకు రక్షణ శృంగమును. అనగా మన శత్రువులనుండియు, మనలను ద్వేషించు వారందరి చేతి నుండియు తప్పించి రక్షణ కలుగజేసెను. దీనిని గూర్చి ఆయన ఆదినుండియు తన పరిశుద్ధ ప్రవక్తల నోట పలికించెను... చీకటిలోను, మరణచ్ఛాయలోను కూర్చుండు



వారికి వెలుగిచ్చుటకై ఆ మహావాత్సల్యమును బట్టి పైనుండి ఆయన మనకు ఆరుణోదయ దర్శనమనుగ్రహించెను. శిశువు ఎదిగి ఆత్మయందు బలము పొంది, ఇశ్రాయేలునకు ప్రత్యక్షమగు దినము వరకు అరణ్యములో నుండెను”.

**IV. బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క వస్త్రములు, ఆహారము :**

‘‘ఈ యోహాను ఒంటె రోమములు వస్త్రమును, మొలచుట్టుతోలుదట్టియు ధరించుకొనువాడు; మిడతలను అడవి తేనెయు అతనికి ఆహారము” (మత్త 3:4). ‘‘యోహాను ఒంటె రోమముల వస్త్రములను మొలచుట్టుతోలు దట్టియు ధరించుకొనువాడు; అడవి తేనెను: మిడుతలను తినువాడు” (మార్కు 1:6).

**V. యోహాను యిచ్చిన బాప్తిస్మము, దానిని గూర్చి అతని బోధ :**

మత్తయి 3:5-6,11: “ఆ సమయమున యెరూషలేము వారును. యూదయ వారందరును, యొర్దాను నదీ ప్రాంతముల వారందరును అతని యొద్దకు వచ్చి పాపములు ఒప్పుకొనుచు, యొర్దాను నదిలో అతనిచేత బాప్తిస్మము పొందు చుండిరి”. “మారుమనస్సు నిమిత్తము నేను నీళ్లలో బాప్తిస్మమిచ్చుచున్నాను” అని అతడు చెప్పెను?.

మార్కు 1:4-5,8 “బాప్తిస్మమిచ్చు యోహాను అరణ్యములో ఉండి పాపక్షమాపణ నిమిత్తము మారుమనస్సు విషయమైన బాప్తిస్మము ప్రకటించుచు వచ్చెను. అంతట యూదయ దేశస్థులందరును, యెరూషలేము వారందరును, బయలుదేరి అతని యొద్దకు వచ్చి తమ పాపములు ఒప్పుకొనుచు యొర్దాను నదిలో అతనిచేత బాప్తిస్మము పొందుచుండరి”. “నేను నీళ్లలో మీకు బాప్తిస్మమిచ్చితినని...” అతడు ప్రకటించుచుండెను.

లూకా 7:29,30 : “ప్రజలందరును సుంకరులను (యోహాను బోధ) విని. అతడిచ్చిన బాప్తిస్మము పొందినవారై దేవుడు న్యాయవంతుడని ఒప్పుకొనిరి గాని పరిసయ్యులును, ధర్మశాస్త్రోపదేశకులును అతనిచేత బాప్తిస్మము పొందకచ తమ విషయమైన దేవుని సంకల్పమును నిరాకరించిరి”.

యోహాన 1:26 : “యోహాను-నేను నీళ్లతో బాప్తిస్మమిచ్చుచున్నానని వారితో చెప్పెను”.

యోహాను 3:23,24 : “సలీము దగ్గరనున్న ఐనోనను స్థలమును నీళ్లు విస్తారముగా ఉండెను గనుక యోహాను కూడ అక్కడ బాప్తిస్మమిచ్చుచుండెను జనులు వచ్చి బాప్తిస్మము పొందిరి యోహాను ఇంకను చెరసాలో వెయబడి యుండలేదు”.

**VI. బాప్తిస్మమిచ్చు యోహాను చేసిన యితర బోధలు :**

**A. తన శిష్యులు ఈ క్రింది విధముగా జీవించాలని అతడు బోధించాడు.**

1. మారుమనస్సు (మత్తయి 3:2,8, 11; లూకా 3:3,8).

2. ఉపవాసము (మత్త 9:14-15; మార్కు 2:18-20, లూకా 5:33-35).

3. ప్రార్ధన (లూకా 11:1).

4. వ్యభిచారమును ఖండించెను (మత్త 14:3,4; మార్కు 6:17-18; లూకా 3:19).

5. తృప్తి కలిగియుండాలి (లూకా 3:12-13).

6. ఇతరులతో పంచుకోవాలి (లూకా 3:10-11).

**B. తన శిష్యులు ఈ దిగువ సంగతులను విశ్వసించాలని యోహాను బోధించెను.**

1. అతని బాప్తిస్మము పాపక్షమాపణ నిమిత్తమైనది (లూకా 3:3).

2. ఒకనికి పరలోకము నుండి అనుగ్రహింపబడితేనే గాని, యెవడును ఏమియు పొందలేడు (యోహాను 3:27).

3. పరలోకరాజ్యము ఆనాటికి అసన్నమై యుండెను (మత్తయి 3:2).

4. ఉగ్రత రాబోవుచున్నది (మత్తయి 3:7,10,12;లూకా16,17, యోహాను 3:36).

5. దేవుడు రాళ్లవలన అబ్రాహాముకు సంతతి కలుగజేగలడు (మత్తయి 3:9; లూకా 3:8).

6. కొందరు రక్షింపబడుదురు (మత్తయి 3:12).

7. పరలోకము నుండి వచ్చువాడు అందరికీ పైగానున్నాడు (యోహాను 3:31)

8. అంతేగాక, చాల సంగతులు (లూకా 3:18).

**C. తన మాదిరి ద్వారా యోహాను బోధించిన యితర సంగతులు :**

1. ఆత్మనిగ్రహము (మత్తయి 11:18; లూకా 7:33).

2. వినయము, యోహాను 3:30

3. అతడు అద్భుతములనేమీ చేయలేడు (యోహాను 10:41).

**D. యోహాను ఈ క్రింది వారిని గద్దించెను :**

1. పరిసయ్యులను, సద్దూకయ్యులను (మత్తయి 3:7-12).

2. జనసమూహామును (లూకా 3:7,9).



3. హేరోదును (మత్తయి 14:3,4; మార్కు 6:17,18; లూకా 3:19).

**E. యేసును గూర్చి యోహాను ఈ దిగువ సంగతులను బోధించెను :**

1. తాను క్రీస్తును కానని యోహాను ఒప్పుకొనెను (లూకా 3:15,16 యోహాను 1:19,20,3:28).

2. క్రీస్తు వస్తాడని, ఆయన అతనికంటె గొప్పవాడని, ఉన్నతుడని అతడు బోధించెను (మత్త 3:11,13,14: మార్కు 1:7,8; లూకా 3:16; యోహాను 1:15,25,27,29, 30,3:29,30).

3. యోహాను యేసును దేవుని కుమారుడని పిలిచెను (యోహాను 1:32-34).

4. యోహాను యేసును లోకపాపమును మోసికొనుపోవు దేవుని గొర్రెపిల్లయని వర్ణించెను (యోహాను 1:29,36).

5. యేసు పరిశుద్ధాత్మతోను, అగ్నితోను బాప్తిస్మమిచ్చునని అతడు ప్రకటించెను. (మత్తయి 3:11; మార్కు 18:లూకా 3:16-17).

6. యేసు పలికినవి దేవుని మాటలు (యోహాను 3:34).

7. యేసుకన్న వాటిని గూర్చియు, విన్నవాటిని గూర్చియు సాక్ష్యమిచ్చునని యోహాను చెప్పెను (యోహాను 3:32).

8. యేసు యొక్క సాక్ష్యము నంగీకరించాడు దేవుడు సత్యవంతుడని అంగీకరించునని యోహాను చెప్పెను (యోహాను 3:33).

9. దేవుడు యేసుకు కొలత లేకుండ ఆత్మననుగ్రహించెను (యోహాను 3:34).

10. దేవుడు క్రీస్తును ప్రేమించెను గనుక సమస్తమును నాయన చేతికి అప్పగించెను (యోహాను 3:35).

11. యేసునందు విశ్వాసముంచువారు నిత్యజీవము గలవారని, యితరులు ఉగ్రతకు పాలగుదురని యోహాను బోధించెను (యోహాను 3:36).

**VII. యేసు యోహానుచేత బాప్తిస్మము పొందుట: మత్తయి 3:17; మార్కు 1:9-11; లూకా 3:21-22.**

**గమనిక :** పాపక్షమాపణ నిమిత్తము యోహాను బాప్తిస్మమిచ్చుండెను యేసులో ఏ పాపములేదని యోహాను ఎరుగును. గనుక ఆయనను నివారింపజూచెను. అయితే

యేసు “ఇప్పటికి కానిమ్ము, నీతియావత్తు ఈలాగు నెరవేర్చుట మనకు తగియున్నదనెను”. అతడట్లు కానిచ్చెను.

**VIII. యోహాను చెరసాలలో వేయబడుట, మరణించుట**

A. హేరోదు రాజు వ్యభిచారమును ఖండించుట వలన యోహాను చెరసాలలో వేయబడెను. (మత్త 4:12; మార్కు 1:14,16:17; లూకా 3:19:20).

B. చెరసాలలో యుండగా యోహాను యేసునొద్దకు శిష్యులను పంపిరాబోవు క్రీస్తువు నీవేనాయని తెలిసికొనగోరెను (మత్తయి 11:2-6; లూకా 7:18-23). యేసు వారిని చూచి మీరు కన్నవాటిని, విన్నవాటిని యోహానుకు తెలుపుడనెను. “గుడ్డివారు చూపు పొందుచున్నారు. కుంటివారు నడుచుచున్నారు, కుష్టరోగులు శుద్ధులగుచున్నారు. చెవిటివారు వినుచున్నారు చనిపోయినవారు లేపబడుచున్నారు. బీదలకు సువార్త ప్రకటింపబడుచున్నది. మరియు నా విసయమై అభ్యంతరపడని వాడు ధన్యుడని ” యేసు వారికి యుత్తరమిచ్చెను. శిరచ్ఛేదనము చేయబడి యోహాను మరణించెను (మత్త 14:3-12; మార్కు 6:17-29).

**IX. యోహానును గూర్చి ప్రజలు తలంచిన సంగతులు :**

A. జనసమూహములు యోహాను ఒక ప్రవక్తయిన తలంచిరి (మత్త 14:5-21; మార్కు 11:32).

B. హేరోదు యోహానుకు భయపడెను (మత్తయి 14:9; మార్కు 6:20).

C. హేరోదియ యోహానును ద్వేషించెను (మత్తయి 14:3-11; మార్కు 6:17-28).

D. యేసు యోహాను గుర్తించెను (మత్తయి 11:11,21:32; లూకా 7:24-30; యోహా 5:32-35).

**X యోహాను చనిపోయిన తరువాత యేసును చూచి యోహాను మరల బ్రతికి వచ్చెనని అనేకులు తలంచిరి :**

మత్తయి 14:1-2. 16:13-14; మార్కు 6:14-16, 8:27-28; లూకా 9:7-9, 18-20).

XI. యోహాను వచ్చిన వని ముగించెను.

A. నేను క్రీస్తునుకానని యోహాను తానేచెప్పెను (లూకా 3:15-16; యోహాను 1:19-20,3:28).



B. క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చుటకు అతడువచ్చెను (యోహా 1:6-8,15,5:32, 36,10:41).

**XII. యోహాను యేసుక్రీస్తును గూర్తించెను :**

A. “ఆయన హెచ్చవలసియున్నది. నేను తగ్గవలసి యున్నదని ” యోహాను యేసును గూర్చి పలికెను (యోహాను 3:30)

B. **యోహానును గూర్చి యేసు ఇట్లనెను :** “అతడు మండుచు ప్రకాశించుచున్న దీపమై యుండెను. మీరతని వెలుగులో యుండి కొంతకాలము ఆనందించుటకు ఇష్టపడితిరి. అయితే యోహాను సాక్ష్యము కంటె నాకెక్కువ సాక్ష్యము కలదు (యోహాను 3:35-36).

**XIII. యోహాను బాప్తిస్మమును గూర్చి యేసు ప్రధాన యాజకులను పెద్దలను ప్రశ్నించెను :**

మత్తయి 21:23-27; మార్కు 11:27-33; లూకా 20:1-8

**XIV. యోహాను బాప్తిస్మముపోయి క్రీస్తు బాప్తిస్మము అమలులోనికి వచ్చెను :**

**గమనిక :** యేసుక్రీస్తు సిలువవేయబడి, సమాధిచేయబడి మృతులోనుండి తిరిగి లేచిన తరువాత ఆయన తన శిష్యులకొక గొప్ప ఆజ్ఞయిస్తూ బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క బాప్తిస్మము కంటె వేరైనట్టియు. ఉన్నతమైనట్టియు బాప్తిస్మము నాజ్ఞాపించెను (మత్త 28:18-20; మార్కు 16:15-16లను చదువండి),. యోహాను యిచ్చిన బాప్తిస్మమునకు బదులు ఈ క్రొత్త బాప్తిస్మము అమలులోనికి వచ్చెనను వాస్తవమును ఈ దిగువనుదహరించిన సంగతులు బోధించుచున్నవి.

A. అపొల్లో అనునతడు “యోహాను బాప్తిస్మమును మాత్రమే తెలిసికొనిన వాడైనను యేసును గూర్చి” ప్రకటించుచుండగా “ఆకులయు, ప్రిస్కిల్లయు విని, అతని చేర్చుకొని దేవుని మార్గము మరి పూర్తిగా అతనికి విశదపరచిరి” (అపొ.ఆ. 18:24-28).

B. పౌలు ఎఫెసులో శిష్యులను చూచి వారు యోహాను బాప్తిస్మమునే పొంది యున్నారని గ్రహించి, ‘‘యోహాను తనవెనుక వచ్చువానియందు, అనగా యేసునందు విశ్వాసముంచవలెనని ప్రజలతో చెప్పుచు మారుమనస్సు విషయమైన బాప్తిస్మమిచెనని చెప్పెను. వారు ఆ మాటలు విన ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము పొందిరి” (అపొ.కా. 19:1-5).

# BASIC BIBLE COURSE

**by Ira Y. Rice Jr**

**క్రైస్తవులు బాప్తిస్మమిచ్చు యోహాను బోధకుగాని, బాప్తిస్మమునకుగాని బద్ధులుకారు**

**Christians are not Governed by the preaching or the Baptism of Jonh the Baptist**

**6వ పాఠము ప్రశ్నాపత్రము**

పేరు : .................................. రిఫరెన్సు నెంబరు .........................

అడ్రసు : .................................. మార్కులు : ................................

.................................. Pin : ....................................

1. బాప్తిస్మమిచ్చు యోహాను ఏయుగము యొక్క చివరి భాగములోవచ్చెను ?

2. యోహాను కంటె ఎన్ని సంవత్సరముల ముందు యోషయా అతని రాకను గూర్చి ప్రవచించెను ?

3. "అరణ్యములో యెహోవాకు మార్గము సిద్ధపరచుడి, ఎడారిలో మా దేవుని రాజమార్గము సరాళము చేయుడి" యని ప్రవచించెనుదెవరు?

4. బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చి ఏ అరణ్యములో ప్రకటించుచుండెను ?

5. యోహాను రాకను గూర్చి ప్రవచించిన ఇంకొక ప్రవక్త పేరువ్రాయము?



6. యోహాను కంటె ఎన్ని సంవత్సరముల ముందు మలాకీ ప్రవచించెను?

7. యోషయా, మలాకీ ప్రవచించిన వ్యక్తే యోహానని యేసు గుర్తించెనా ?

8. "ముందుగా రావలసిన ఏలియా" యోహానని యేసు గుర్తించెనా ?

9. బాప్తిస్మమిచ్చు యోహాను తల్లిదండ్రుల పేర్లు వ్రాయము ?

10. వృద్ధాప్యములో యోహాను వారికి జన్మించెనా ?

11. మరియ యోహాను వారికి జన్మించెనా ?

12. యోహాను జన్మించిన ఎనిమాదవ దినమందు అతని తండ్రి తిరిగి మాట్లాడసాగెనా?

13. యోహాను ఏమి ధరించుకొనెను ? అతని ఆహారమేది ?

14. యోహాను నీళ్లతో బాప్తిస్మమిచ్చెనని చెప్పు రిఫరెన్సు వ్రాయుము ?

15. సలీముదగ్గరున్న ఐనోనను స్థలమున యోహాను ఎందుకు బాప్తిస్మమిచ్చు చుండెను ?

16. యోహాను బాప్తిస్మము మారుమనస్సు నిమిత్తమైనదా ?

17. యోహాను వ్యభిచారమును ఖండించెనా ?

18. యోహాను హేరోదును ఖండించెనా ?

19. పరలోకరాజ్యమును గూర్చి యోహాను ఏమని బోధించెను ?

20. అపో.కా. 19:1-15ను బట్టి యోహాను బాప్తిస్మము పోయి క్రీస్తు బాప్తిస్మము అమలులో యున్నదని చెప్పగలవా ?